

# విభారే
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY


ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787


PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి మంగళవారం 28-06-2022 సంపుటి : 03 సంచిక : 274 పేజీలు : 4 వెల : రూ

# ఎవరికైనా చదువే నిజమైన ఆస్తి..

## - సీఎం జగన్‌అమ్మ ఒడి మూడో విడత నిధులను విడుదల చేసిన జగన్..






శ్రీకాకుళం:జూన్28. అమ్మ ఒడి మూడో విడత డబ్బులను సీఎం జగన్ పంపిణీ చేశారు.శ్రీకాకుళం జిల్లాలో ఇవాళ పర్యటించిన సీఎం జగన్ అమ్మఒడి మూడో విడుత డబ్బులను విడుదల చేశారు.జగనన్న అమ్మ ఒడి డబ్బులు బటన్ నొక్కి ఖాతాలలో వేస్తామని చెప్పారు.అమ్మ ఒడి ఒక్క స్కీం ద్వారానే మూడేళ్లలో అక్క చెల్లల ఖాతాలలో మొత్తం 19618 కొట్ల రూపాయలు జమ చేసినట్లు తెలిపారు.ప్రతి తల్లి తన బిడ్డలను మంచిగా చదివించాలనుకుంటుందన్నారు.ఓవైపు చదివించాలని ఉన్నా ఆర్థిక ఇబ్బందులు బాధపెడుతుంటాయని చెప్పారు.అధికారంలోకి వచ్చిన మూడేళ్లల్లో పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవెరుస్తున్నామని తెలిపారు.బడికి పంపిస్తే ప్రతి ఏటా 15000 అందిస్తున్నామని వెల్లడించారు.ఎంత మంది ఎక్కువ చదివితే తనకు అంత ఆనందం అన్నారు.పిల్లలు స్కూలుకు వెలితేనే ఆనందం.. అప్పుడె చదువు వస్తుందన్నారు.బడికి వెలితేనే పథకం వస్తుందని ఆనాడే జీవో ఇచ్చామని గుర్తు చేశారు.75% హాజరు తప్పనిసరి చేసింది పిల్లలు స్కుల్ కి వెల్లాలనేనని చెప్పారు.హాజరు నిభందన అమలు చేయటంతో 51 వేల మంది పిల్లలకు అమ్మ ఒడి ఇవ్వలేఖ పోయామని పేర్కొన్నారు. 1.14 % ఇవ్వలేకపొవం చాలా భాదగా ఉందన్నారు.భవిష్యత్ లో 75% హాజరుతో బడులు ఉండాలంటే నిభందన ఉండాలని భాద్యతతో బాధగా ఉన్నా న్యాయం చేయలేకపోయామన్నారు. ప్రతి పిల్లాడు, పాప బ్రతుకు మారాలని తపనతో అడుగులు వేస్తున్నామని తెలిపారు. అమ్మ ఒడి'నాడు నేడు,విద్యాకానుక , గోరుముద్ద, బై జ్యూస్ ఒప్పంద అన్నీ పిల్లల బవిష్యత్ కొసం తీసుకొచ్చిన వచ్చిన పథకాలేనని చెప్పారు.ఇంత పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాం కనుక విద్యారంగంలో మార్పు కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ స్కూల్లలో విధ్యార్థుల సంఖ్య పెరుగుతోందని చెప్పారు. మంచి చేసే మీ జగన్ అన్న మీద విమర్శలు చేసేవారు ఎలాంటి వారో ఆలొచించండి అని అన్నారు.ఈరోజు కుయుక్తులు, కుతంత్రంతో యుద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. చంద్రబాబు ఒక్కడితో యుద్ధం చేయటం లేదు దుష్టచతుష్టయంతో యుద్ధం చేస్తున్నామని తెలిపారు. వీరందరికి ఒక దత్త పుత్రుడు తోడుగా ఉన్నాడని విమర్శించారు. మీ జగన్ కు మీ ఆశీస్సులు, దేవుడి దయ ఉన్నంత వరకూ వెంట్రుకలు కూడా పీకలేరని అన్నారు. ఒకే విషయం చెప్పదలచుకున్నా.. దుష్టచతుస్టయం ప్రచారం నమ్మకండి అన్నారు. ప్రభుత్వం ద్వారా మనకు మంచి జరిగిందా లేదా ఆలోచించండి అని పేర్కొన్నారు. మీకు మంచి జరిగిందా లేదా కొలబద్దగా తీసుకొండి అని అన్నారు.

# మోడీ షెడ్యూల్ ఇలా


హైదరాబాద్, జూన్ 27,తెలంగాణలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఆయన పర్యటనకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేశారు అధికారులు. ఈ షెడ్యూల్ ప్రకారం.. ప్రధాని నరేంద్ర మోదీ జులై 2వ తేదీన హైదరాబాద్‌కు రానున్నారు. ఆ రోజు మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి రాజ్‌భవన్‌కు వెళ్తారు. రాజ్‌భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా నోవాటెల్ హోటల్‌కు చేరుకుంటారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల నేపథ్యంలో జులై 2, 3వ తేదీల్లో ప్రధాని మోదీ హైదరాబాద్‌లోనే ఉంటారు. ఈ రెండు రోజులు రాజ్‌భవన్‌లోనే బస చేస్తారు. తిరిగి 4వ తేదీన ఉదయం ఆంధ్రప్రదేశ్‌కు బయలుదేరుతారు.ప్రధాని మోదీతో పాటు.. బీజేపీ అగ్రనాయకత్వం అంతా హైదరాబాద్ రానుంది. జులై 1వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హైదరాబాద్ చేరుకుంటారు. ఆయనకు శంషాబాద్ విమనాశ్రయ వద్ద బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. శంషాబాద్‌లో కిలోమీటర్ దూరం రోడ్ షో నిర్వహించనున్నారు. ఈ రోడ్ షోలో జేపీ నడ్డా పాల్గొంటారు. ఇక అమిత్ షా, ఇతర ముఖ్య నేతలందరూ హైదరాబాద్‌కు రానున్నారు. వీరంతా బీజేపీ జాతీయ కార్యవర్గ



సమావేశంలో పాల్గొంటారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. ఇప్పటికే ఢిల్లీ నుంచి తెలంగాణ గల్లీ గల్లీ వరకు బీజేపీ అగ్రనాయకులందరూ క్యూ కడుతున్నారు. ఛాన్స్ వచ్చినప్పుడల్లా టీఆర్ఎస్ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. రాజకీయ వ్యూహంలో భాగంగా నే.. హైదరాబాద్‌లో జాతీయ స్థాయి కార్య వర్గ సమావేశాలను బీజేపీ నిర్వహిస్తోంది. అలాగే హైదరాబాద్ శివార్లలో భారీ బహిరంగ సభకు ప్లాన్ వేసింది. ఈ సభకు పది లక్షల మంది జనాలను సమీకరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. తెలంగాణలో పాగా వేయటమే లక్ష్యంగా తాము ముమ్ముందుకు వెళ్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు

# ఆత్మకూరు ఉప ఎన్నికలో వైసీపీకి ఓట్లు పెరగలేదు: చంద్రబాబు

అమరావతి : జగన్మోహన్ రెడ్డి (ఏజీణజీని) ప్రభుత్వంలో పన్నుల వాతలు... పథకాలకు కోతలు.. ఒంటరి మహిళల పెన్షన్‌లో ఆంక్షలు అమానవీయమని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబు అన్నారు. సోమవారం స్ట్రాటజీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజధాని కట్టని ప్రభుత్వానికి భూములు అమ్మే హక్కు క్కడిదని ప్రశ్నించారు. డబ్బులు పంచినా ఆత్మకూరు ఉప ఎన్నికలో వైసీపీకి ఓట్లు పెరగలేదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.అమ్మ ఒడి పథకంలో 52వేల మంది లబ్ధిదారులు తగ్గారని చంద్రబాబు అన్నారు. అమరావతిని శ్మశానం అన్న ఈ ప్రభుత్వం..ఇప్పుడు ఎకరా రూ.10కోట్లకు ఎలా అమ్మకానికి పెడుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన భవనాలను పూర్తి చేయకుండా.. ఇప్పుడు ప్రైవేట్ సంస్థలకు అద్దెకు ఇవ్వడం అన్యాయమని చంద్రబాబు దుయ్యబట్టారు.



# మహా"సంక్షోభంలో కీలక పరిణామం..

## - సంజయ్ రౌత్ కు ఈడీ సమన్లు..



ముంబై:జూన్28. మహారాష్ట్ర రాజకీయ సంక్షోభంలో కీలక పరిణామాలు ఎదురవుతున్నాయి.సినిమాను తలపించే విధంగా ట్విస్టుల మీద ట్విస్టులు చోటు చేసుకుంటున్నాయి.రెండు వర్గాలు విడిపోయిన శివసేన తమ పంతాలు నెగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.ఇదిలా ఉంటే సీఎం ఉద్ధవ్ ఠాక్రే వర్గంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎంపీ సంజయ్ రౌత్ కు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్( ఈడీ) సమన్లు జారీ చేసింది.జూన్ 28న విచారణకు రావాలని ఆదేశాలు జారీ చేసింది.గతంలో మహావికాస్ అఘాడీ(ఎంవీఏ) ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కావడానికి, ప్రస్తుతం సంక్షోభ పరిస్థితుల్లో కీలకంగా వ్యవహరిస్తున్న సంజయ్ రౌత్ ను ఈడీ విచారణకు రావాల్సిందిగా పిలిచింది. రేపు ముంబైలోని ఈడీ ఆఫీసులో విచారణ జరగనుంది. పత్రచల్ భూముల వ్యవహారంలో కుంభకోణానికి పాల్పడినట్లు సంజయ్ రౌత్ పై ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే మరోవైపు గౌహతి,ముంబై కేంద్రంగా రాజకీయం మారుతోంది.ఏక్ నాథ్ షిండే తన వర్గం ఎమ్మెల్యేలపై స్పీకర్ వేటు వేయడంతో పాటు అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్ గా అజయ్ చౌదరిని నియమించడంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసింది.తమకు 38 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని,ఎంవీఏ ప్రభుత్వం మైనారిటీలో పడిందని కోర్టుకు ఇచ్చిన పిటిషన్ లో షిండే పేర్కొన్నారు. ఎంవీఏ సర్కార్ కు మద్దతు ఉపసంహరిం చుకునే యోచనలో షిండే గ్రూప్ ఉంది. ఎమ్మెల్యేల సంతాకాలతో మహారాష్ట్ర గవర్న ర్ కు షిండే వర్గం లేఖ రాసింది. ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని గవర్న ర్ ను కోరారు. ఇదిలా ఉంటే ఏక్ నాథ్ షిండేను శివసేన ఫ్లోర్ లీడర్ గా తొలగించి అజయ్ చౌదరిని నియమించింది శివసేన. తాజాగా ఈ నియామకానికి డిప్యూటీ స్పీకర్ ఆమోదం తెలిపాడు.

# నేడు యశ్వంత్ సిన్హా నామినేషన్.



విపక్షాల తరఫున రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హా సోమవారం నాడు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి పలు పార్టీల నేతలతో పాటు టీఆర్ఎస్ బృందం కూడా హాజరు కానున్నది. ఇందుకోసం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు ఆదివారమే ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఆయనతో పాటు టీఆర్ఎస్ పార్లమెంటరీ నేత నామా నాగేశ్వరరావు, ఎంపీలు రంజిత్ రెడ్డి, సురేశ్ రెడ్డి, బీబీ పాటిల్, వెంకటేశ్ నేత, కొత్త ప్రభాకర్ రెడ్డి ఉన్నారు. వీరంతా ఢిల్లీలో జరిగే యశ్వంత్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొననున్నారు..

# యశ్వంత్ సిన్హాకు టీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు.. కేటీఆర్

హైదరాబాద్ : విపక్షాల రాష్ట్రపతి అభ్యర్థి యశ్వంత్ సిన్హాకు పూర్తిస్థాయి మద్దతు ఇవ్వాలని టీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖర్ రావు నిర్ణయించినట్లు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో యశ్వంత్ సిన్హా నామినేషన్ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ తరపున తనతో పాటు తమ ఎంపీలు హాజరవుతున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.



# రసవత్తరంగా మారుతున్న రాజకీయాలు

హైదరాబాద్, జూన్ 27, తెలంగాణలో ప్రధాన పార్టీలు దూకుడు పెంచాయి. ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్నాయి. గెలుపు కోసం శరవేగంగా పావులు కదుపుతున్నాయి. రోజురోజుకూ తమ బలం పెంచుకునేందుకు తహతహలాడుతున్నాయి. నాయకులతో పాటు కార్యకర్తలను తమవైపు తిప్పుకునే కసరత్తు చేస్తున్నాయి. పనిలో పనిగా పక్క పార్టీలోని కీలక నేతల కోసం గాలం వేస్తున్నాయి. వలసల గాలాలను తొలిగా టీఆర్ఎస్ వేయగా.. మధ్యలో బీజేపీ.. ఇప్పుడు కాంగ్రెస్ ఆ పని చేస్తోంది. ఫలితంగా తెలంగాణ రాష్ట్ర రాజకీయం రసవత్తరంగా మారుతోంది.2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఒక్కో సీటు మాత్రమే టీఆర్ఎస్ గెలిచింది. ఎన్నికలు ముగిశాక..టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలిచిన చాలా మంది ఎమ్మెల్యేలు గులాబీ కండువా కప్పుకున్న వారే. అలా వచ్చిన వారిలో కొందరు పార్టీలోనే ఉండగా..మరికొందరు గోడమీద కూర్చున్నారు. అటా ఇటా అర్ధంకాని అయోమయంలో ఉన్నారనేది వాస్తవం. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ కీలక నేత తాటి వెంకటేశ్వర్లు నిన్న పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. 2014లో ఎమ్మెల్యే అయిన వెంకటేశ్వర్లు?2018 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చేతిలో ఓటమి చెందారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాలతో మెచ్చా నాగేశ్వరరావు అధికార పార్టీలో చేరి గులాబీ కండువా కప్పుకోవడం విదితమే. వచ్చే ఎన్నికల్లో మెచ్చాకే టిక్కెట్ అనే చర్చ జరుగుతోంది. మెచ్చా కాకపోతే కొత్త కాపును గులాబీ పార్టీ నుంచి రంగంలోకి దించే అవకాశాలున్నాయి. తాను టిఆర్ఎస్ లో ఉన్నా టిక్కెట్ రాదనే అనుమానంతో పక్క పార్టీల వైపు చూశారాయన. ఉన్న విపక్ష పార్టీల్లో ఏది బెస్ట్ అనే ఆలోచన చేశారు తాటి వెంకటేశ్వర్లు. అనుచరులతో మంతనాలు జరపడం, అనుభవంతో ఆలోచించడం, స్థానిక పరిస్థితులను అంచనా వేసుకుని బీజేపీ కంటే కాంగ్రెస్ బెటర్ అని ఆలోచించాడు. కాంగ్రెస్ కు కూడా అక్కడ గట్టి లీడర్ కావాలి. ఇరువైపులా ఉప్పు అందింది. అంతే నేతల మధ్య మంతనాలు జరిగాయి. చకా చకా నిర్ణయాలు జరిగాయి. అంతే పార్టీలో చేరడం అయిపోయింది.మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డిదీ అదే దారి. ఉన్న పార్టీలో ఉక్క పోతతో కాంగ్రెస్ లోకి జంప్ అయ్యారు విజయారెడ్డి. గ్రేటర్ హైదరాబాద్ మేయర్ పీఠం ఆశించినా నిరాశనే ఎదురైంది. పార్టీలో ఉన్నా..అంత వెసులుబాటుగా కనిపించలేదు. విజయారెడ్డి 2012లో వైయస్ఆర్ కాంగ్రెస్ లో చేరారు. ఆ తర్వాత 2014లో టిఆర్ఎస్‌లో చేరడం అప్పట్లో కలకలం రేపింది. కానీ ఇప్పుడు జూన్ 23, 2022న రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం ఉత్కంఠను పెంచుతోంది. తన తండ్రి పీజేఆర్ చివరి వరకు ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరి..ఖైరతాబాద్ లో నేను రేసులో ఉన్నాననే సంకేతాలిచ్చింది. అప్పటి నుంచి మొదలైంది అసలు లొల్లి.2009 ఎన్నికల్లో కాంగ్రెస్ నేతగా అక్కడ గెలిచిన దానం నాగేందర్ 2014లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 2018లో కాంగ్రెస్‌ను వీడి గులాబీ పార్టీలో చేరారు. దానం కాంగ్రెస్ ని వీడటంతో ఆ మేరకు కాంగ్రెస్ కు అప్పటికప్పుడు బలమైన నేత లేకపోయాడు. అయినా అప్పటి పీసీసీ చీఫ్ ఉత్తమకుమార్ రెడ్డి తరుణోపాయం ఆలోచించాడు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా ఉన్న దాసోజు శ్రవణ్ కుమార్‌కి టికెట్ ఇచ్చారు. ఖైరతాబాద్‌లో పోటీ చేయడం దాసోజుకి పెద్దగా ఇష్టం లేకపోయినా చివరి నిమిషంలో టికెట్ దక్కడంతో బరిలోకి దిగాల్సి వచ్చింది. అయినా ఓటమి తప్పలేదు. అయినా నియోజక వర్గంలో జరిగే కార్యక్రమాలకు దాసోజు హాజరవడమే కాదు..క్యాడర్ లో ఉత్సాహం నింపే పనిచేస్తున్నారు.ఈ లోపు కాంగ్రెస్ లో మారిన సమీకరణలతో పిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి వచ్చారు. అంతే ఖైరతాబాద్ కాంగ్రెస్‌లో స్థానికుడైన డాక్టర్ రోహిన్ రెడ్డి పేరు తెర మీదకు వచ్చింది. రేవంత్ రెడ్డి సన్నిహితుడుగా పేరున్న రోహిన్ రెడ్డికే టిక్కెట్ అనే టాక్ నడుస్తోంది. 2018 లోనే రోహిన్ రెడ్డి టిక్కెట్ కోసం పావులు కదిపినా దక్కలేదు. ఈ సారి రేసులో తానే అంటున్నారు

# సంపాదకీయం

మంగళవారం 28-06-2022

## ప్రతిపక్షాలను బుల్డోజ్ చేస్తున్న రాష్ట్రపతి ఎన్నిక

రాజకీయ పార్టీలు రాజకీయమే చేస్తాయి. అది రాష్ట్రపతి ఎన్నికే అయినా, అయినా మరో వివాదం అయినా, రాజకీయ పార్టీలు రాజకీయం కాకుండా ఇంకేదో చేస్తాయని అనుకోవడం, అయితే, అజ్ఞానం, కాదంటే అవివేకం అవుతుందే కానీ, విజ్ఞత అనిపించుకోదు. అందుకు బీజేపే మినహాయింపు కాదు. అవును ఒకప్పుడు, బీజేపే, ఇతర పార్టీలకు భిన్నంగా, విలువలకు విలువ ఇచ్చే పార్టీగా మడికట్టుకు కూర్చున్న మాట కొంతవరకు నిజమే కావచ్చును,కానీ, ఇప్పుడు కాదు. బీజేపే అంగీకరించినా అంగీకరించక పోయినా, కాషాయ పార్టీకి ఎప్పుడు ఎక్కడ ఎలా జ్ఞానోదయం అయిందో, ఏమో గానీ, అది కుడా 'జాతీయ రాజకీయ స్రవంతి' లో కలిసిపోయింది. ఇప్పుడు బీజేపీ కూడా నలుగురిలో నారాయణ గుంపులో గోవింద తరహాలో, ఫక్తు రాజకీయ పార్టీగా వ్యవహరిస్తోంది. ఇందులో ఎవరికైనా అనుమానాలు ఉంట ఉండవచ్చును కానీ, బీజేపీలో మోడీ, షాలే కాదు, పార్టీ సామాన్య కార్యకర్తకు కూడా ఎలాంటి అనుమనాలు లేదు. బీజేపీ సామాన్య కార్యకర్త కోరుకునే దివ్యభవ్య రామమందిరం నిర్మాణం జరుగుతోంది, ఆర్టికల్ 370 రద్దయింది, రేపోమాపో ఉమ్మడి పౌర స్మృతి చట్టంమవుతుంది. అన్నిటినీ మించి హిందూ ఓటు బ్యాంక్ పటిష్టమవుతోంది. సో... బీజీపీ కొత్త ఆలోచనలతో, కొత్త పంథాలో పోతోంది. ఇందులో రహస్యం ఏమీ లేదు.మహా రాష్ట్రలో సంకీర్ణ సర్కార్'ను కూల్చివేసేందుకు తెరవెనక నుంచి కమల దళం సాగిస్తున్న రాజకీయం ఒక ఉదహరణ అయితే, రాష్ట్రపతి ఎన్నిక విషయంలో విపక్షాలకు చెక్ పెట్టిన తీరు, మరో నిదర్శనం. రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికకు సంబందించి ఉత్తర భారతం, దక్షిణ భారతం, సంప్రదాయ విలువలను పాటించడం, పాటించక పోవడం అనే విషయాలను పక్కన పెట్టి చూస్తే, ఎన్డీఎ అభ్యర్థిగా జార్ఖండ్ మాజీ గవర్నర్ ద్రౌపది ముర్మును ఎంపిక చేయడం, బీజేపీ విరచిన ఆధునిక రాజకీయ విజ్ఞత (?)కు నిదర్శనం , అంటున్నారు. ఓ ప్రతిపక్ష పార్టీలు, ప్రతిపక్ష అనుకూల మీడియా నైతిక విలువల గురించి చర్చిస్తుంటే, బీజేపీ, తన పని తాను చేసుకు పోయింది. అందుకే బెజేపీ అభ్యర్థి ఎంపిక విపక్షాల ఐక్యత చిత్త చేసే ఎత్తుగడగానే చూడవలసి ఉంటుందని, పరిశీలకులు అంటున్నారు. ఎన్డీయే రాష్ట్రపతి అభ్యర్థిగా గిరిజన నాయకురాలు, జార్ఖండ్ మాజీ గవర్నర్ ద్రౌపది ముర్మును బీజేపీ ఖరారు చేసిందో, అదే క్షణం నుంచి ప్రతిపక్ష పార్టీలలో ఆందోళన మొదలైంది. ముందు నుంచే ఎన్డీఎ అభ్యర్థి గెలుపు ఖరారై పోయిన నేపథ్యంలో, ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థి ఎంపిక విషయంలోనే మలలగుల్లాలు పడ్డాయి, చివరకు ఏదో విధంగా మాజీ బీజీపే నాయకుదు యశ్వంత్ సిన్హా పోటీకి నిలిపినా, బీజేపీ ద్రౌపదిని ముర్మును తెరపైకి తేవడంతో తమ ప్రజాప్రతినిధుల్లో చీలిక వచ్చే ప్రమాదం ఉందని కాంగ్రెస్, తృణమూల్ సహా అన్ని పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. ముర్మ అభ్యర్థిత్వం ప్రకటించిన వెంటనే ఒరిస్సా ముఖ్యమంత్రి, బీజేడీ అధినేత నవీన్ పట్నాయక్ బేషరతు మద్దతు ప్రకటించారు. ఆదివాసీ పార్టీ, యూపీఏ భాగస్వామి జార్ఖండ్ ముక్తి మోర్చా(జేఎంఎం) సైతం మూర్ముకు అనివార్యంగానే అయినా మద్దతు తెలిపింది. ద్రౌపదిలాగే ఆ పార్టీ అధినేత, సీఎం హేమంత్ సోరెన్ సంతాలీ గిరిజన తెగకు చెందినవారు. పైగా ఆమె ఆరేళ్లకుపైగా జార్ఖండ్ గవర్నర్‌గా పనిచేశారు. జేఎంఎం ఎమ్మెల్యేల్లో దాదాపు అందరూ ఎస్టీలే. పార్టీ ఆమెకు మద్దతివ్వకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ లబ్ధి పొందుతుందన్నది హేమంత్ భయం.అందుకే, లెక్కలు చూస్కుని జేఎంఎం ముర్మూకు మద్దతి తెలిపింది. అలాగే త్వరలో ఎన్నికలు జరిగే, ఛత్తీ?సగఢ్ జనాభాలో 30మంది ఎస్టీలే.ఉన్నారు. ఈ నేపథ్యంలో తమ పార్టీకి చెందిన ఎస్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ద్రౌపదికి ఓటేస్తారని కాంగ్రెస్ అధిష్ఠానం ఆందోళనగా ఉంది. మధ్యప్రదేశ్‌లోనూ గిరిజనులు 21శాతం వరకు ఉన్నారు. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్.. ద్రౌపదికి మద్దతివ్వకపోతే వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గిరిజన బెల్టులో ఆధిక్యం సాధిస్తుందని ఆందోళన చెందుతోంది. రాజస్థాన్‌లోనూ 13.5శాతం మంది గిరిజనులు ఉన్నారు.ప్రధాని మోడీ స్వరాష్ట్రం గుజరాత్‌లోనూ గిరిజన జనాభా 14 శాతం ఉన్నారు. ఈ అన్ని రాష్ట్రాలలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. సో, గిరిజన ఎమ్మెల్యేలు పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా గిరిజన మహిళా ముర్మూకు ఓటు వేయడమే కాకుండా, బహిరంగంగ మద్దతు ప్రకటించడం కూడా అనివార్యం అవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు. మొత్తమ్మీద ప్రస్తుత రాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో దరిదాపుగా రాజకీయ పార్టీలన్నీ గిరిజనులపై దృష్టి సారించక తప్పని పరిస్థితి ఏర్పడిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రతిపక్ష పార్టీలు, ముఖ్యంగా మీడియా బీజేపీకి తమలోలేని సుగుణాలు ఉన్నాయని, అదొక విభిన్న పార్టీ అనే భ్రమల్లోంచి బయటపడాలని, పరిశీలకులు అంటున్నారు. ప్రతిపక్షాలు, ప్రతిపక్షాల అనుకూల మీడియా, పాత బీజేపే నైతిక ప్రమాణాల ఆధారంగా, ఇప్పటి పరిణామాలను విశ్లేషించడం వలన ఎకడమిక్'గా ఓకే కానీ, రాజకీయంగా మాత్రం కంఠశోష తప్ప. ప్రయోజనం ఉండదని అంటున్నారు. ఇలా ప్రతిపక్ష పార్టీలు, ప్రతిపక్ష అనుకూల మీడియా బీజీపే ఎప్పుడో వదిలేసిన పాత విలువల గురించి చర్చలు సాగిస్తుంటే, కొత్త బీజేపీ తన దారిన తాను ప్రతిపక్షాలను బుల్డోజ్ చేసుకుంటూ పోతోందని పరిశీలకు భావిస్తున్నారు.

## హౌస్ అరెస్టులపై టీడీపీ రివర్స్ అటాక్

విజయవాడ, జూన్ 27, ఏపీలో ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా.. ఆ గడువు సమీపించే కొద్దీ టీడీపీ ఏదోక కార్యక్రమం చేపడుతూనే ఉంది. ఏదైనా సంఘటనలు జరిగితే బాధిత కుటుంబాన్ని పలకరించేందుకు బృందంగా వెళ్లడం ద్వారా పొలిటికల్ మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో పోలీసుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురవుతోంది టీడీపీ నేతలకు. హౌస్ అరెస్టులు చేస్తుండటంతో నాయకులు బయటకు వెళ్లలేని పరిస్థితి. ఫలితంగా ముందుగా అనుకున్న కార్యక్రమం సక్సెస్ కావడం లేదనే భావనలో ఉందట టీడీపీ. ఆ అంశంపైనే తెలుగుదేశంలో చర్చ జరుగుతోంది.కేసులు.. గృహ నిర్బంధాలపై తీవ్ర తర్జనభర్జన తర్వాత విరుగుడు మంత్రం కనిపెట్టిందట టీడీపీ. ఇకపై పోలీసులపైనా ప్రైవేట్ కేసులతో విరుచుకుపడాలని డిసైడ్ అయినట్టు తెలుస్తోంది. నేతలు ముందుగా ఫిక్స్ చేసుకున్న కార్యక్రమాలకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటే.. దానిని సవాల్ చేయాలని చూస్తున్నారట. దీనిపై న్యాయ నిపుణుల సలహా కూడా తీసుకున్నట్టు చెబుతున్నారు. హౌస్ అరెస్ట్ అంటే అక్రమంగా నిర్బంధించడమేనని.. పెద్ద పెద్ద కారణాలు లేకుండా అలాంటి చర్యలు తీసుకోకూడదని నిపుణులు వెల్లడించారట. అందుకే హౌస్ అరెస్ట్‌లకు పాల్పడి.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించారని భావిస్తున్న పోలీసులపై ప్రైవేట్ కేసులు వేయడానికి టీడీపీ నిర్ణయించిందట.గతంలో మాజీ ఎమ్మెల్యే కూన రవి ఇదే తరహాలో ప్రైవేట్ కేసు పెట్టారని గుర్తు చేస్తున్నారు టీడీపీ నాయకులు. ఇటీవలకాలంలో మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సైతం రూటు మార్చేశారు. మూడేళ్లుగా తనపై వరస కేసులు నమోదు చేయించుకున్న ఆయన.. రివర్స్ కేసులు పెడుతున్నారట. ఇలాంటి ప్రైవేట్ కేసుల విచారణ మరింత ముందుకెళ్తే పోలీసులు గగ్గోలు పెట్టడం ఖాయమనే ఆలోచనతో ఉన్నారట చింతమనేని. అంతేకాదు.. కొన్ని ఆరోపణలపై లోకల్ వైసీపీ ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరిపై అనుచరులతో కోర్టులో పిల్ కూడా దాఖలు చేయించారట.తరహాలో రాష్ట్రంలో పోలీసులు టీడీపీ నేతల్ని ఎవరెవర్ని అడ్డుకున్నారు? ఎక్కడెక్కడ నిబంధనలకు విరుద్ధంగా వెళ్లారనే దానిపై సమాచారాన్ని సేకరిస్తున్నారట పార్టీ పెద్దలు. జిల్లాల వారీగా జాబితాను టీడీపీ అధినాయకత్వం సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. ఈ జాబితాలో ప్రతి జిల్లాకు చెందిన నలుగురు నుంచి ఐదుగురు పోలీసు అధికారులు ఉన్నారని తెలుస్తోంది. ఆ విధంగా మొత్తం 55 నుంచి 65 మంది పోలీసు ఆఫీసర్లపై ప్రైవేట్ కేసులు వేసేందుకు సిద్ధమవుతున్నట్టు టీడీపీ వర్గాల ద్వారా తెలుస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నాయకులు.. శ్రేణులు ఈ విషయంలో పక్కా కసరత్తు చేస్తున్నారట. టీడీపీకి చెందిన న్యాయ నిపుణులు సూచించిన విధంగా వివరాలు.. ఆధారాలు దగ్గర సేకరించి.. వాటిని పక్కాగా పార్టీ రాష్ట్ర ఆఫీసుకు చేరవేస్తున్నట్టు తెలుస్తోంది. అన్నీ వచ్చాక.. న్యాయ నిపుణులు మరోసారి పరిశీలిస్తారట. అంతా ఓకే అనుకున్న వెంటనే పోలీసు అధికారులపై ఒకేసారి ప్రైవేట్ కేసులు దాఖలు చేయాలనే ఆలోచనలో తెలుగుదేశం పార్టీ ఉన్నట్టు సమాచారం. ఏపీలో రాజకీయం వాడీవేడీగా ఉన్న తరుణంలో టీడీపీ వేస్తున్న ఈ ఎత్తుగడ ఏ మేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

## వైసీపీలో రాపాక..రచ్చ



రాజమండ్రి, జూన్ 27, రాష్ట్రమంతా రాజకీయం ఒక తీరున ఉంటే.. ఈ మూడేళ్లలో రాజోలు పాలిటిక్స్ మాత్రం ప్రత్యేకం. రాష్ట్రంలో జనసేన గెలిచిన ఏకైక నియోజకవర్గం ఇదే. ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ చాలా వేగంగా వైసీపీకి జైకొట్టేశారు. అప్పటి నుంచి మూడేళ్లుగా రాజోలు వైసీపీ రాజకీయం చిత్ర విచిత్ర మలుపులు తిరుగుతోంది. ఇంఛార్జులు మారిపోయారు. నేతల మధ్య సఖ్యత లేదు. ఒకరంటే ఒకరికి పడదు. ఈ గొడవల మధ్య ఇన్నాళ్లూ ఉగ్గబట్టి ఉన్న వైసీపీ నేతలు కొందరు.. ఇక ఇమడలేక గుడ్‌బై చెప్పేస్తున్నారు. దీనికంతటికీ ఎమ్మెల్యే రాపాక వైఖరే కారణమని రాజోలు వైసీపీ వర్గాలు చెవులు కొరుక్కుంటున్నాయి.రాపాక కండువా మార్చేయడంతో.. కొందరు జనసేన స్థానిక నాయకులు ఆయన్ని అనుసరించారు. కానీ.. మొదటి నుంచి వైసీపీలో ఉన్న వారికి ప్రాధాన్యం దక్కక అసంతృప్తి రాజుకుంది. అది అనేక రకాలుగా బయట పడినా.. తాత్కాలిక సర్దుబాటు చేశారు కానీ.. సమస్యను పరిష్కరించలేదు పార్టీ పెద్దలు. దీంతో వేచి చూసిన అసంతృప్తి నాయకులు ఒక్కొక్కరుగా గుడ్‌బై చెప్పేస్తున్నారు. రాజోలుకు చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి రుద్రరాజు వెంకట రామరాజు అదే చేశారు. రాపాక నాయకత్వాన్ని మొదటి నుంచి అంగీకరించని రామరాజు.. పార్టీ నిర్ణయాన్ని మార్చుకోవాలని గతంలో డిమాండ్ చేశారు. స్పందన లేకపోవడంతో ఆయనే వైసీపీ నుంచి వెళ్లిపోయారు. వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న సాగి రామరాజు.. నియోజకవర్గ బూత్ కమిటీ ఇంఛార్జ్ సుందరపు బుల్లబ్బాయి సైతం పార్టీకి రాజీనామా చేసేశారు.రాజోలు వైసీపీ మూడు ముక్కలాటగా మారిందనే విమర్శలు మొదటి నుంచీ ఉన్నాయి. ఎమ్మెల్యే రాపాకను పార్టీ ఇంఛార్జ్‌గా ప్రకటించాక ఆ వర్గపోరు మరింత ఎక్కువైందట. తన వర్గానికే రాపాక ప్రాధాన్యం ఇవ్వడం.. వైసీపీలోని మిగతా నేతలకు అస్సలు రుచించలేదని సమాచారం. ఎమ్మెల్యే వైఖరి నచ్చని మరికొందరు నాయకులు సైతం రాజీనామా ఆలోచనలో ఉన్నట్టు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. గతంలో రాజోలు వైసీపీ కోఆర్డినేటర్లుగా పనిచేసిన బొంతు రాజేశ్వరరావు, పెదపాటి అమ్మాజీలు మొదటి నుంచి రాపాకను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇక్కడ ఎవరి వర్గం వారిదే. బొంతకు, అమ్మాజీలకు నామినేటెడ్ పదవులు ఇచ్చినా కలిసి పనిచేసే పరిస్థితి లేదు. ఇప్పుడు నియోజకవర్గానికి చెందిన పార్టీ నేతలు జారిపోతుండటంతో కేడర్ కలవర పడుతోంది.రాజోలులో జరుగుతున్న పరిణామాలను వైసీపీ పెద్దలు గమనిస్తున్నట్టు చెబుతున్నారు. పరిస్థితి చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటారని కేడర్ భావిస్తోంది. అయితే సమస్య మరింత జటిలం కాకుండా ఎప్పుడు దిద్దుబాటు చర్యలు చేపడతారన్నదే ప్రశ్న. వైసీపీ శ్రేణులు మాత్రం తాడేపల్లి నుంచి ఆదేశాల కోసం ఆశగా ఎదురు చూస్తున్నాయి.

## ఫ్యాన్ క్రిందకు టీడీపీ ఓటు బ్యాంకు

నెల్లూరు జూన్ 27, ఆత్మకూరు ఉప ఎన్నిక కౌంటింగ్ ముగిసింది. వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డికి 82,888 ఓట్ల మెజారిటీ లభించింది. ఇక్కడ బీజేపీ అభ్యర్థికి 19,316 ఓట్లు మాత్రమే వచ్చాయి. మొత్తం పోలయిన ఓట్లు 1,37,000. ఈ ఉప ఎన్నికల్లో 1,02,240 ఓట్లు మేకపాటి విక్రమ్ రెడ్డికి వచ్చాయి. అందులో 19 వేల ఓట్లు బీజేపీకి పడ్డాయి. దీన్ని బట్టి తెలుగుదేశం పార్టీ అనుకూల ఓట్లు కూడా వైసీపీకే పడినట్లు అర్థమవుతుంది. టీడీపీకి.... తెలుగుదేశం పార్టీకి ఇక్కడ బలమైన ఓటు బ్యాంకు ఉంది. పైగా మూడు సంవత్సరాల వైసీపీ పాలనపై అసంతృప్తి పెరిగిందని చంద్రబాబు పదే పదే అంటున్నారు. బాదుడే బాదుడే అంటూ జిల్లాలు పర్యటిస్తున్నారు. కానీ ఉప ఎన్నికల్లో మాత్రం తెలుగుదేశం పార్టీ ఓట్లు వైసీపీకి పడ్డాయి. టీడీపీ సానుభూతిపరుల ఓట్లను కూడా టీడీపీయే కైవసం చేసుకుంది. ఈ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయలేదు. దీంతో ఆ ఓట్లు వైసీపీ వ్యతిరేక పార్టీకి పడాలి. కానీ వైసీపీకే టీడీపీ అనుకూల ఓట్లు పడినట్లు స్పష్టమవుతుంది. 2019 లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ తెలుగుదేశం పార్టీకి 70,482 ఓట్లు వచ్చాయి. టీడీపీ తన ఓటర్లు పోలింగ్ లో పాల్గొనలేదని సమర్థించుకోవచ్చు. కానీ వైసీపీ వ్యతిరేక, టీడీపీ సానుభూతిపరుల ఓట్లు ఖచ్చితంగా బీజేపీకి పడాల్సి ఉంటుంది. కానీ ఎన్నికల ఫలితాలను చూసిన వారెవరికైనా టీడీపీ సానుభూతిపరుల ఓట్లు కూడా వైసీపీ లాగేసుకుందని అనిపించక మానదు. పరోక్ష సహకారం.. టీడీపీ నాయకులు పోలింగ్ ఏజెంట్లుగా అనేక చోట్ల కూర్చున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అక్కడ బీజేపీకి ఎంతమాత్రం బలం లేదు. దీంతో టీడీపీ నేతలు పోలింగ్ కు పరోక్ష సహకారం అందించారంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీకి టీడీపీ ఓట్లు ట్రాన్స్‌ఫర్ అయ్యాయని చెప్పక తప్పదు. బీజేపీకి బదిలీ అవ్వాల్సిన ఓట్లు అధికార వైసీపీ వైపు మరలడం చర్చనీయాంశంగా మారింది. ఇది టీడీపీ అగ్రనాయకత్వం ఆలోచించుకోవాల్సిన అంశమే మరి.లక్ష్యానికి దూరంగా ఓట్లుఎన్నికలో వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి, బీజేపీ అభ్యర్థి భరత్ కుమార్ యాదవ్ పై 82,888 ఓట్ల మెజార్టీతో భారీ విజయం సాధించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మొత్తం 20 రౌండ్లుగా కొనసాగింది.దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి ఆకస్మిక మృతితో ఆత్మకూరు అసెంబ్లీ స్థానంలో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో గౌతమ్ రెడ్డి సోదరుడు విక్రమ్ రెడ్డిని వైసీపీ బరిలో దింపింది. కుటుంబ రాజకీయాలకు తాము వ్యతిరేకం అంటూ భారతీయ జనతా పార్టీ భరత్ కుమార్ యాదవ్‌ను పోటీలో నిలిపింది. బీఎస్పీ తరఫున ఓబులేసు, ఇండిపెండెంట్లతో కలిపి మొత్తం 14 మంది తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు.ఓట్ల లెక్కింపు తొలి రౌండ్ నుంచీ మేకపాటి విక్రమ్ రెడ్డి తన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. ఒక్కో రౌండ్ పూర్తయ్యే సరికి విక్రమ్ రెడ్డి ఆధిక్యం మరింతగా పెరుగుతూనే ఉంది. పోస్టల్ బ్యాలెట్లతో సహా మొత్తం 20 రౌండ్లతో కలిపి మేకపాటి విక్రమ్ రెడ్డి భారీ విజయాన్ని సాధించారు.ఆత్మకూరు ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి మేకపాటి విక్రంరెడ్డికి మొత్తం లక్షా 2 వేల 74 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి భరత్ కుమార్ యాదవ్ కు 19 వేల 332 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ఓబులేసు 4 వేల 897 ఓట్లు తెచ్చుకున్నారు. కాగా ఈ ఎన్నికల్లో నోటా ఓట్లు కూడా భారీగా నమోదవడం విశేషం. మొత్తం 4 వేల 179 ఓట్లు నోటాకు పడ్డాయి. ఇతరులకు 6 వేల 599 ఓట్లు పోలయ్యాయి అయితే.. ఆత్మకూరు ఉప ఎన్నికలో లక్ష ఓట్ల మెజార్టీ అంటూ ప్రచారం చేసిన వైసీపీ చివరికి 90 వేలకు దిగువ మెజారిటీతోనే సరిపెట్టుకోవల్సి వచ్చింది.

## రేషన్ డీలర్ పై అక్రమ కేసు సరికాదు

గడివేముల మండలంలోని ఎల్ కె తండాకు చెందిన రేషన్ డీలర్ శోభారాణి బాయి పై రెవెన్యూ పోలీసులు అక్రమ కేసు బనాయించారని దుర్మార్గమైన చర్య అని ఇది సరికాదని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ అన్నారు ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారులు ప్రజల కోసమే పని చేయాలని నాయకుల కోసం కాదని అన్నారు రేషన్ డీలర్ షిప్ దక్కించుకోవడానికి కొందరు నాయకులు శోభారాణిబాయి నాటు సారా విక్రయిస్తున్నట్లు పోలీసులతో అక్రమ కేసు బనాయించారని ఆరోపించారు దీంతో ఆమె ఆత్మహత్య యంత్రానికి పాల్పడ్డారని తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు పోలీసులు మరో అక్రమ కేసు బనాయించారని ఆరోపించారు ఈ విషయంపై మానవ హక్కుల సంఘాన్ని ఇస్తామని తెలిపారు గిరిజన మహిళలకు గిరిజన అన్యాయం పై ముఖ్యమంత్రి జగన్ దృష్టికి వెళ్ళమన్నారు రాష్ట్ర ఎస్ టి కమిషన్ చైర్మన్కు లేఖ రాశామని తెలిపారు రేషన్ డీలర్ శోభారాణిబాయి పై అక్రమ కేసులు బనాయించి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో దళిత గిరిజన సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు స్వామి నాయక్ జి పి ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బాలు నాయక్ మల్లేష్ నాయక్ లు పాల్గొన్నారు

## మత్స్య శాఖకు భారీగా ఆదాయం

కాకినాడ, జూన్ 27, మత్స్యకారులు ప్రాణాలకు తెగించి సముద్రంలో వేటకు వెడతారు. వలేసి చేపలు పడతారు. రోజు బాగుంటే వల నిండుగా చేపలు పడతాయి. లేకుంటే శ్రమంతా వృధానే. అరుదుగా మత్స్యకారులు పంట పండింది అనుకునే రోజులు వస్తాయి. ఏదో వేటాడాం చేపలు పట్టాం అన్నట్లుగానే వారి జీవనం సాగుతుంటుంది. సముద్రంలోని ఆటుపోట్లలాగే వారి జీవితంలో కూడా ఆటుపోట్లు సహజం. వాతావరణం అనుకూలించాలి. అలా అనుకూలించిన రోజున వలకు చేపలు చిక్కుతాయి. రోజూ మంచి రోజే అంటూ ఆశ అనే చుక్కానితో జీవిత నావ లాగించేస్తూ ఉంటారు.అలాంటి మత్స్య కారులే ఉప్పాడ మండలం యు.కొత్త పల్లికి చెందిన వంకా సత్తిబాబు, ఉమ్మిడి అప్పారావులు. చేపల వేటకు విరామం సమయం పూర్తయిన తరువాత వారు బోటులో చేపల వేటకు సముద్రంపైకి వెళ్లారు. అయితే వారి అదృష్టం పండింది. అత్యంత అరుదైన కోనం జాతి చేపలు వారి వలకు చిక్కాయి. అలా ఇలా కాదు పెద్ద సంఖ్యలో చేపలు వారి వలలో పడ్డాయి.ఒక బోటులో వేటకు వెళ్లిన వారు.. ఒడ్డు నుంచి మరో రెండు బోట్లు తెప్పించుకుని వారి వలకు చిక్కిన చేపలను మొత్తం మూడు బోట్లలో ఒడ్డుకు తీసుకు వచ్చాయి. మార్కెట్ లో వారి వలకు చిక్కిన చేపల విలువ కోటి రూపాయలు పలికింది. పది రోజుల కిందట వేటకు వెళ్లిన ఈ మత్స్యకారులకు అత్యంత అరుదైన కోనం జాతి చేపలు, అవీ దాదాపు అన్నీ ఒకే సైజు ఉన్నవి పడటంతో వారి ఆనందానికి అవధులే లేకుండా పోయింది. మొత్తం 13 టన్నుల చేపలను వేటాడి తీసుకువచ్చారు.

## ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలి

ఆత్మకూరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని సిపిఎం నాయకులు ఏసురత్నం రణధీర్ డిమాండ్ చేశారు ఆత్మకూరులోని సిపిఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు ప్రభుత్వ ఆస్తులను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు దార దత్తం చేస్తున్నట్లు మండిపడ్డారు ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు మంజుల మీనాక్షి రామ్ నాయక్ రోషన్ ఆలితదితరులు ఉన్నారు

## కళాశాలలో మాక్ ఈఏపికి విశేష స్పందన



రాయచోటి జూన్ 27: శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మాక్ ఈఏపీ సెట్-2ఐ22 కు విశేష స్పందన అన్నమ య్య జిల్లా కేంద్రమైన రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నాడు మాక్ ఈ ఏ పీ సెట్- 2 కే 22 నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి పట్టణం, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండల కేంద్రాల నుండి 252 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యారని తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతమైన రాయచోటి పట్టణంలో ఎటువంటి లాభాపేక్ష లేకుండా 22 సంవత్సరాల నుండి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులకు సాంకేతిక విద్యను అందిస్తూ వారికి ఉజ్వల భవిష్యత్తు బంగారు బాట వేసిన ఘనత శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలకు దక్కుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కళాశాలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థిని విద్యార్థులు అఖిల భారత సర్వీసుల యందు, ఇస్రో సంస్థలో సైంటిస్టులు గానూ, ప్రభుత్వ, బ్యాంకింగ్ సాఫ్ట్వేర్ రంగంలో దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించే ఈ ఏపీ సెట్ లో అర్హత మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వమే కళాశాల మరియు హాస్టల్ ఫీజులను చెల్లిస్తుందని వివరించారు. ఇంజనీరింగ్ విద్యలో అన్ని విభాగాలు సమ ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని భవిష్యత్తులో ఎలక్ట్రికల్ ,మెకానికల్ 'మరియు సివిల్ విభాగాలలో నిపుణుల కొరత ఎక్కువగా ఉండి ఈ రంగాల్లో డిమాండ్ అధికంగా ఉంటుందని సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అర్హత కలిగిన విద్యార్థినీ విద్యార్థులకు 85% ఉద్యోగ అవకాశాలు కల్పించామని కళాశాల యందు వివిధ పోటీ పరీక్షలకు అవసరమగు అర్థమెటిక్, రీజనింగ్ ,కమ్యూనికేషన్స్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని, అధునాతన డిజిటల్ లైబ్రరీ, యూనివర్సిటీ మరియు జోనల్ స్థాయి క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, ఆన్లైన్ కోర్సులు సర్టిఫికెట్ కోసం మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలతో యం వో యు, ప్రతి సెమిస్టర్ లో సైకాలజిస్టులు మరియు రిసోర్స్ పర్సన్స్ ఆహ్వానించి కెరీర్ గైడెన్స్, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరియు నైతిక విలువలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం, సెమినార్, టెక్నికల్ పేపర్ ప్రజెంటే షన్ కార్యక్రమాలకు విద్యార్థిని విద్యార్థులను సన్నద్ధం చేస్తూ ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచడం వంటి వినూత్న కార్యక్రమాలు కళాశాలలో నిర్వహిస్తున్నామని వివరించారు. మాక్ ఈఏపీ సెట్ నందు ఆర్ ఓం శ్వేత మొదటి బహుమతి కే . హరిత రెండో బహుమతి ,వి .స్వర్ణ గౌరీ మూడవ బహుమతిని ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేశారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ గారు వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతిలో భవనాల లీజు..

విజయవాడ, జూన్ 27, ఏపీ హైకోర్టు ఆదేశాల ప్రకారం రాజధాని అమరావతిలో సీఆర్‌డీఏ అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంది. కానీ అభివృద్ధి పనులు చేపట్టాలంటే నిధులు అవసరం. కానీ రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు కూడా ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో రాజధాని అభివృద్ధికి నిధుల కోసం సీఆర్‌డీఏ మరింత కసరత్తు చేస్తోంది. రాజధాని పరిధిలో పూర్తయిన భవనాలను లీజుకివ్వాలని సీఆర్‌డీఏ ప్రతిపాదనలు చేసింది. రాజధానిలో గ్రూప్-డి ఉద్యోగులకు నిర్మించిన భవనాలను లీజుకు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఆర్‌డీఏ ప్రతిపాదనలకు జగన్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విట్ యూనివర్సిటీకి ఇందులో ఒక భవనాన్ని లీజుకు ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. ఇప్పటికే విట్ యాజమాన్యంతో సీఆర్‌డీఏ సంప్రదింపులు కూడా జరిపింది. భవనాల లీజు ద్వారా ఏడాదికి రూ. 8-10 కోట్ల మేర లీజు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒక టవర్‌లోని 120 ఫ్లాట్లను లీజుకు ఇచ్చి ఆదాయం ఆర్జించాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగుల కోసం నిర్మించిన డీ-టైప్ భవనాల లీజుకు ఇచ్చేందుకు త్వరలోనే ఉత్తర్వులు జారీ చేసే అవకాశం ఉంది. మొత్తం ఆరు టవర్లతో డీ-టైప్ బిల్డింగ్ నిర్మాణాలు జరగ్గా.. ముందుగా ఓ టవరును లీజుకివ్వాలని సీఆర్‌డీఏ భావిస్తోంది. 2019 నాటికే 7.7 ఎకరాల విస్తీర్ణంలో 720 ఫ్లాట్లను సీఆర్డీఏ నిర్మించింది. 65శాతం మేర పనులు కూడా పూర్తయ్యాయి. 10,22,149 చదరపు అడుగుల సూపర్ బిల్టప్ ఏరియా కూడా అందుబాటులోకి వచ్చింది.

# కొరకురాని కొయ్యగా సోము



రాజమండ్రి, జూన్ 27, ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఎవరికీ మింగుడు పడరు. కొరకరాని కొయ్య అని చెబుతారు. ఆయన ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చి బీజేపీ లో రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. మరికొద్ది కాలమే సోము వీర్రాజు ఈ పదవిలో కొనసాగుతారు. రెండేళ్ల పదవీకాలం పూర్తయిన తర్వాత కొత్త అధ్యక్షుడు వస్తారా? లేదా? అన్నది పక్కన పెడితే ఆయన కొనసాగింపుపై బీజేపీలో పెద్దయెత్తున చర్చ జరుగుతోంది. పొత్తుకు అడ్డంకి... ప్రధానంగా తెలుగుదేశం పార్టీకి సోము వీర్రాజు అడ్డంకిగా మారారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో పొత్తుతో వెళ్లాలన్నది చంద్రబాబు ఆలోచన. అయితే టీడీపీతో పొత్తును తొలి నుంచి వ్యతిరేకిస్తుంది సోము వీర్రాజు వర్గమనే చెప్పాలి. చంద్రబాబును నమ్మితే మరోసారి మోసపోతామని హైకమాండ్ ను కూడా నమ్మించగలిగారు. సోము వర్గమయితే 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు మోదీ పై చేసిన వ్యాఖ్యలను తర్జుమా చేసి మరీ ఢిల్లీకి పంపిందంటారు. ఆత్మకూరు ఉప ఎన్నిక డిపాజిట్ కూడా... అందుకే సోము వీర్రాజును ఈ పదవి నుంచి ముందు దించగలిగితే సగం విజయం సాధించినట్లేనన్నది టీడీపీ ఆలోచన. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మద్దతు అవసరమని చంద్రబాబుకు తెలుసు. అందుకే ఆత్మకూరు ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాకుండా టీడీపీ చేసిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ ఎటూ గెలవదని తెలుసు. అయినా సోము వీర్రాజు నాయకత్వంపై అనుమానాలు రేకెత్తించడానికి టీడీపీ తమ ఓటు బ్యాంకును వైసీపీకి మరల్చిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఆత్మకూరు ఉప ఎన్నికలో నిజంగా వైసీపీని వ్యతిరేకించే వారు బీజేపీకి ఓట్లేయాలి. కానీ అలా జరగలేదు. వైసీపీకి అత్యధిక మెజారిటీ లభించడంతో పాటు బీజేపీకి కేవలం 19,316 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇక్కడ బీఎస్పీకి4,897 ఓట్లు, నోటాకి 4,197 ఓట్లు వచ్చాయి. ఇతరులకు 6,599 ఓట్లు వచ్చాయి. బద్వేలు తరహాలో ఇక్కడ బీజేపీకి టీడీపీ నుంచి సహకారం లభించలేదు. దీనికి సోము వీర్రాజు మీద వ్యక్తిగత కోపమే కారణమంటున్నారు. అందుకే టీడీపీ అనుకూల ఓట్లు సయితం వైసీపీకి మలచారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి

# వెంకన్న సాక్షిగా మోసం చేసిన మోడీ

## కాంగ్రెస్ నేత నర్రెడ్డి తులసీ రెడ్డి

కడప జూన్ 27: ప్రధాని నరేంద్ర మోడీ తిరుపతి బహిరంగ సభలో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇస్తానని చెప్పి మోసం చేశాడని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ నర్రెడ్డి తులసీ రెడ్డి ధ్వజమెత్తారు ఆదివారం కడుపలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర పతి ఎన్నికలు, రాష్ట్ర ప్రయోజనాలు అనే చర్చ వేదిక లో ఆయన మాట్లాడారు రాజ్యాంగం ప్రజాస్వామ్యం, సమానత్వం, స్వేచ్ఛ ఉన్నాయని అయితే కేంద్ర బిజెపి ప్రభుత్వం లోని వాటిని నరేంద్ర మోడీ ఏమాత్రం ఖాతరు చేయడం విమర్శించారు కాంగ్రెస్ పార్టీయే ఈ దేశానికి రక్ష అన్నారు సిపిఐ జిల్లా కార్యదర్శి జి ఈశ్వరయ్య మాట్లాడుతూ మతోన్మాద శక్తులు, గుజరాతీ మాఫియా దేశాన్ని విచ్చిన్నం చేయడానికి కుట్ర పన్నుతున్నారని మండిపడ్డారు గిరిజనుల భూములను గతంలో బీజేపీ ప్రభుత్వం దౌర్జన్యంగా లాక్కొని పది మంది గిరిజనులను కాల్చిచంపితే ఆసమయంలో మంత్రి గావున్న ద్రౌపది ముర్మ్మ గిరిజన మహిళ అయి వుండి కూడా నోరు మెదపలేని విరుచుకుపడ్డారు అలాంటి మహిళను ఎలా దేశానికి రాష్ట్ర పతిని ఎలా చేస్తారని ప్రశ్నించారు నరేంద్ర మోడీ ద్వారా దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదన్నారు బిజెపి వ్యతిరేక శక్తులన్నీ ఏకమై మోడీని గద్దె దించితే తప్ప ఈదేశానికి మేలు జరిగదన్నారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసులు,సీ ఆర్ వీ ప్రసాద్,కోపూరి శ్రీనివాసులు, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు



# 10 మంది నేతలే లక్ష్యంగా టీడీపీ అడుగులు

విజయవాడ, జూన్ 27, ఏపీలో పొలిటికల్ టార్గెట్స్ పర్సనల్ అయ్యాయి. ఎంత తిడితే అంత ఫాలోయింగ్ అన్నట్టుగా నేతలు తయారయ్యారు. పొలిటికల్ విమర్శలు సాధారణమే అయినా.. ఈ మధ్య అధికార ప్రతిపక్ష నేతలు వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రధానంగా టీడీపీ అధినేత చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేష్‌లను టార్గెట్ చేస్తున్నారు వైసీపీ మంత్రులు. గతంలో మంత్రులుగా పనిచేసిన వారితోపాటు ఇప్పుడు మంత్రులుగా ఉన్నవారు సైతం చంద్రబాబు, లోకేష్‌లపై ఒంటికాలిపై లేచిన సందర్భాలు అనేకం. ఘాటైన విమర్శలే గుప్పిస్తున్నారు. దీన్ని టీడీపీ సీరియస్‌గా తీసుకుందట. వచ్చే ఎన్నికల్లో అలాంటి వైసీపీ నేతలను ఓ చూపు చూడాల్సిందేనని టార్గెట్ ఫిక్స్ చేసుకుందట. అందుకే రాష్ట్రంలో మిగిలిన నియోజకవర్గాలన్నీ ఓ ఎత్తు.. ఆ పది నియోజకవర్గాలు ఇంకో ఎత్తు అన్నట్టు చర్చ జరుగుతోంది.టీడీపీ టార్గెట్‌లో టాప్ ప్లేస్‌లో మాజీ మంత్రి కొడాలి నాని ఉన్నారట. ఆ తర్వాత ఎమ్మెల్యే వల్లభనేని వంశీ. ఈ ఇద్దరి విషయంలో టీడీపీలోనే కాకుండా.. ప్రధానంగా ఆ సామాజికవర్గం నుంచి కూడా గట్టి ప్రతిక్రియ వ్యక్తం అవుతున్నట్టు సమాచారం. వీరిద్దరినీ అస్సలు వదలొద్దు. ఓడించడానికి గట్టిగానే ప్రయత్నిద్దామని కసరత్తు మొదలు పెట్టినట్టు తెలుస్తోంది. గుడివాడ, గన్నవరం నియోజకవర్గాల్లో ఇప్పటికే ఆపరేషన్ మొదలైనట్టు చెబుతున్నారు. చంద్రబాబు కూడా త్వరలో గుడివాడలో పర్యటిస్తారట. గత ఎన్నికల తర్వాత చంద్రబాబు, లోకేష్‌లను విమర్శించడానికి కొడాలి నాని నాటు భాషను ఉపయోగించారు. ఇక వల్లభనేని వంశీ అయితే సైలెంట్‌గా వేయాల్సిన డైలాగులు వేసి నందమూరి, నారా కుటుంబాలు మీడియా ముందుకు వచ్చేలా చేశారు. అందుకే వీరిద్దరిపై టీడీపీతోపాటు సామాజికవర్గం కూడా గట్టిగా ఫోకస్ పెట్టినట్టు టాక్.ఇక టీడీపీ టార్గెట్‌లో ఉన్న నేతల్లో పేర్ని నాని, అంబటి రాంబాబు, అనిల్ కుమార్ యాదవ్, ఆర్కే రోజా, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కురసాల కన్నబాబు, జోగి రమేష్, నారాయణస్వామి తదితరులు ఉన్నారట. మరికొందరు పేర్లపై చర్చ జరిగినా.. ఈ పది మందిపై తెలుగు తమ్ముళు చాలా కసిగా ఉన్నట్టు చర్చ జరుగుతోంది. మూడేళ్లుగా వీళ్లంతా పనిగట్టుకుని చంద్రబాబు, లోకేష్‌లను లక్ష్యంగా చేసుకున్నారని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి. చంద్రబాబు వయస్సు, అనుభవానికి కూడా మర్యాద ఇవ్వకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం.. అన్నింటికి మించి భువనేశ్వరిని



ఉద్దేశించి చేసిన కామెంట్స్‌పై టీడీపీ కేడర్ రగిలిపోతోందట. ఇంత దారుణమైన వ్యాఖ్యలు చేసిన వారిని వదలొద్దని అగ్రనేతలను గట్టిగా కోరుతున్నాయాట పార్టీ శ్రేణులు.చంద్రబాబు అనుభవం వంత వయసు లేని రోజా, జోగి రమేష్ అనిల్, కన్నబాబు వంటి వాళ్ల వైసీపీ అధినేతను మెప్పించడమే లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారని టీడీపీ మండిపడుతోంది. చంద్రబాబును టార్గెట్ చేస్తే మంత్రి పదవులు పదిలం అనుకున్నవాళ్లు మాజీలు అయ్యారని.. ఇక వారిని మాజీ ఎమ్మెల్యేలుగా చేయడమే మా పని అంటున్నారట టీడీపీ నేతలు. అందుకే ఈసారి ఆ పది మందిని అసెంబ్లీలో అడుగుపెట్టకుండా చేయాలని ప్రతినబూనారట. ప్రత్యర్థిని ఓడించడానికి ఏ పార్టీయైనా ప్రయత్నిస్తూనే ఉంటుంది. కానీ.. ఈసారి టార్గెట్ ఫిక్స్ చేసిన నియోజకవర్గాల్లో ముందు నుంచీ ప్రత్యేక దృష్టి పెడుతున్నారట. ఇంతకుముందు చూసీ చూడనట్టు వదిలేసిన చోట్ల ఈసారి పకడ్బందీ వ్యూహంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారట. జిల్లాల పర్యటనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు తన టూర్‌లో ఈ పది నియోజకవర్గాలు తప్పకుండా ఉండేలా ప్లాన్ చేస్తున్నారట. మొదటి విడత పర్యటనలో మంత్రి అమర్నాథ్ నియోజకవర్గాన్ని టచ్ చేసిన చంద్రబాబు ఈ నెలాఖరులో ప్రారంభమయ్యే రెండో విడత టూర్‌లో గుడివాడ వెళ్లబోతున్నారట. ఇందుకోసం నియోజకవర్గాల ఇంఛార్జ్‌లకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇస్తూ ప్రత్యర్థిపై పైచెయ్యి సాధించేందుకు పావులు కదుపుతోందట టీడీపీ.మొన్నటి ఎన్నికల్లో ప్రత్యేక పరిస్థితుల్లోనే ఈ పది మంది గెలిచారని.. మామూలుగా అయితే వీరిక అంత సీన్ లేదని టీడీపీ అనుకుంటోందట. వరసగా గెలిచిన కొడాలి నాని, వల్లభనేని వంశీ, రోజాలకు కూడా ఈసారి ఓటమి తప్పదని ఓట్ల లెక్కలతో విశ్లేషిస్తున్నారట. కొడాలి నాని, వల్లభనేని వంశీలు ఎన్టీఆర్ కుమార్తెను కించపరిచేలా మాట్లాడటం ఆయన ఓటమికి నాందిగా చెబుతున్నాయట టీడీపీ వర్గాలు. దీన్ని గుడివాడలో ఎవరూ సహించడం లేదని.. ముఖ్యంగా మహిళలు నానీ అంటేనే అగ్రహంతో ఉన్నారని లెక్కలేస్తున్నారట. నానీ మీద వరసగా ఓడిపోతున్న ఇంఛార్జ్ రావి వెంకటేశ్వరరావును యాక్టివ్‌గా ఉండాలని ఆదేశించిన అధిష్ఠానం.. ఆయనకు అవసరమైన మౌలికవనరుల కల్పనకు కూడా సిద్ధంమైందట. రావి కాకపోతే ఆయనకంటే గట్టి వ్యక్తిని పోటీకి పెట్టే ఆలోచన కూడా ఉందట. సామాజికవర్గం కూడా కొడాలి నాని అంటే అగ్గిమీద గుగ్గిలం అవుతోందటని.. నానీని ఓడించడానికి సామాజికవర్గమే ప్రత్యేక ప్లాన్ వేస్తోందట.టీడీపీ మీద ఊ అంటే విరుచుకుపడుతున్న రోజాకు ఈసారి ఓటమి ఖాయమని.. టీడీపీ గట్టిగా చెబుతోంది. అందుకు లెక్కలు కూడా చూపిస్తున్నారట. రాష్ట్రంలో వైసీపీకి 151 సీట్లు వస్తే.. అందులో నగరిలో రోజా చావుతప్పి కన్నులొట్టబోయినట్టు 3 వేల ఓట్లతో బయటపడిందని గుర్తు చేస్తున్నారట. వైసీపీలోనే రోజాను వ్యతిరేకించే వర్గాలు గట్టిగా ఉన్నాయని .. ఈసారి ఆమె గేమ్ ఓవర్ అని అంటున్నారట. అలాగే మంత్రి అంబటి రాంబాబు మీద కూడా టీడీపీ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సత్తెనపల్లిలో రాంబాబును ఓడించే గట్టి నేత కోసం అన్వేషిస్తోంది. సొంత పార్టీలోని రెడ్ల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొంటున్న రాంబాబును ఓడించడానికి ఇంకొంచె ఎఫెర్ట్ పెడితే చాలన్నది టీడీపీ భావన. ఈ నియోజకవర్గంలో టీడీపీ సీట్ కోసం గట్టి పోటీ ఉంది. ఇదే విధంగా నెల్లూరులో మాజీ మంత్రి అనిల్, కాకినాడలో ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కాకినాడ రూరల్‌లో కన్నబాబు, మచిలీపట్నంలో పేర్నినాని, పెడనలో జోగి రమేష్ కుర్చీలు కదిలించేలా వ్యూహాల్లో తెలుగు తమ్ముళ్లు ఉన్నారట. వీరేకాకుండా మంత్రి సీదిరి అప్పలరాజు, డిప్యూటీ సీఎం నారాయణస్వామి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపైగా గట్టి ఫోకస్సే పెట్టారట. జాబితా చూస్తుంటే టార్గెట్ టెన్ దాటిపోతున్నా.. వడపోతల్లో పదిమందిపై మాత్రం కసితో రగిలిపోతున్నారట తెలుగు తమ్ముళ్లు.

# సర్కారీ స్కూళ్లలో భారీగా అడ్మిషన్లు

విజయవాడ, జూన్ 27, విద్యా రంగంలో వైయస్.జగన్ చేపట్టిన కార్యక్రమాలు దేశానికి దిక్సూచిగా నిలుస్తున్నాయి.2021?22 విద్యా సంవత్సరానికి సంబంధించి కొత్తగా అమ్మఒడి పరిధిలోకి 5,48,329 మంది తల్లులు వచ్చారు. పథకం స్థిరంగా, సమగ్రంగా కొనసాగుతుందనేందుకు ఇదొక ఉదాహరణ. వీరంతా కూడా ఒకటోతరగతిలో చేరిన పిల్లల తల్లులు. 75శాతం హాజరు నిబంధనను వీరు సంతృప్తికరంగా పూర్తిచేయడం మంచి పరిణామం. మొత్తంగా 43,96,402 మంది తల్లులకు సుమారు రూ.6,595 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి బటన్‌నొక్కి జమచేయనున్నారు. తద్వారా 82,31,502 మంది పిల్లలు లబ్ధి పొందుతున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో అక్షరాస్యత శాతం 67.35శాతం మాత్రమే. మహిళల అక్షరాస్యత 59.96శాతం. 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడ్డ తర్వాత, గత జనాభా లెక్కల నాటికి ఆ 55 ఏళ్ల సంవత్సరాల్లో కూడా నూటికి నూరుశాతం అక్షరాస్యతను సాధించలేకపోయాం. ప్రగతికి ఇదో పెద్దలోటు. 2019లో వచ్చిన దృఢసంకల్పంతో కూడిన రాజకీయ నాయకత్వం ఈ పరిస్థితులను మార్చడానికి కంకణం కట్టుకుంది. పుట్టిన ప్రతి పిల్లాడు కూడా బడికిపోవాలన్న సదుద్దేశంతో 'అమ్మ ఒడి' పథకం ప్రారంభమైంది. పిల్లల చదువులకోసం ఏ పేదింటి తల్లీ భయపడవద్దని, కేవలం బడికి పంపితే చాలు రూ.15వేల ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని తుచ తప్పక అమలు చేస్తోంది వైయస్.జగన్ ప్రభుత్వం. మేనిఫెస్టోలో కేవలం బడికి వెళ్లే పిల్లలకు మాత్రమేనంటూ ఈ పథకాన్ని పేర్కొన్నా తర్వాత దాన్ని ఇంటర్మీడియట్ చదువుతున్న వారికీ వర్తింప చేశారు. 2019?2020



విద్యాసంవత్సరంలో 42,33,098 మంది తల్లులకు రూ. 6,349.53 కోట్ల రూపాయలను చిత్తూరులో 2020, జనవరి 9న ముఖ్యమంత్రి బటన్ నొక్కి జమచేశారు.2020?21 విద్యా సంవత్సరానికి సంబంధించి 44,48,865 మంది తల్లులకు రూ.6,673 కోట్లను నెల్లూరులో 2021,జనవరి 11న సీఎం బటన్‌నొక్కి జమచేశారు. మొదటి ఏడాదిలో పథకం అప్పుడే ప్రారంభం అయిన దృష్ట్యా వారి పిల్లలను బడికి పంపేలా తల్లులను ఉత్సాహపరిచేలా ఎలాంటి హాజరు శాతాన్ని పట్టించుకోకుండా ప్రభుత్వం లబ్ధిదారులు అందరికీ కూడా అమ్మ ఒడిని జమచేసింది. రెండో ఏడాది కూడా కోవిడ్ కారణంగా పాఠశాలలు సక్రమంగా నిర్వహించలేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని లబ్ధిదారులకు అందరికీ కూడా పిల్లల హాజరుతో నిమిత్తం లేకుండా ప్రభుత్వం వర్తింపచేసింది. ఈ ఏడాదిమాత్రం 75శాతం హాజరును పరిగణలోకి తీసుకుంది. పథకం ఉద్దేశం నీరు గారకుండా, లక్ష్యాన్ని సాధించేందుకు నిర్ణయించిన హాజరు శాతాన్ని పరిగణలోకి తీసుకుని పథకాన్ని వర్తింపు చేస్తామని నేరుగా ముఖ్యమంత్రే చిత్తూరు 'అమ్మ ఒడి' సభలో స్పష్టంచేశారు. మొత్తంగా మూడేళ్లకాలంలో కేవలం అమ్మ ఒడి పథకానికే రూ.19,617.53 కోట్లు వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేసింది.పిల్లలను బడికి పంపేందుకు తీసుకున్న చర్యల కారణంగా 2018?19 నాటికి ప్రభుత్వ పాఠశాలల్లో 37.21 లక్షలుగా ఉన్న అడ్మిషన్ల సంఖ్య దాదాపు రూ.7 లక్షలు పెరిగింది. 2021?22 నాటికి 44.30 లక్షలకు చేరుకుంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య 2 లక్షలు పెరిగి, 72.7 లక్షలకు చేరుకుంది. మరోవైపు కోవిడ్ లాంటి విపత్తు సమయంలో పిల్లల చదువులకు అందిస్తున్న డబ్బు వారికి ఎంతగానో మేలు చేసింది. విపత్తు సమయంలో ఈ పథకాలు ఒక రక్షణ కవచంలా నిలిచాయనడంలో ఎలాంటి సందేహం లేదు.పిల్లలకు విద్యాకానుక ద్వారా ప్రతిఏటా వైయస్.జగన్ సర్కార్ మరికొన్ని సౌకర్యాలను కల్పిస్తోంది. 3 జతల యూనిఫారంతోపాటు షూ, సాక్సులు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, ఇంగ్లిషు నిఘంటువు అందిస్తోంది. విద్యాకానుక కోసం 2020?21లో రూ. 648.11 కోట్లు ఖర్చుచేస్తే, 2021?22లో రూ.789.21 కోట్లు ఖర్చుచేసింది. మొత్తంగా రెండేళ్లలో రూ.1,437.32 కోట్లు ఖర్చుచేసింది. ఈఏడాది కూడా భారీఖర్చుకు సిద్ధమైంది. మొత్తంగా మూడేళ్లలో రూ.2,324 కోట్లు ఖర్చుచేసింది.

# అభ్యుదయ సాహిత్యంతోనే సామాజిక చైతన్యం

కడప కల్చరల్ జూన్ 27: అభ్యుదయ సాహిత్యం తోనే సామాజిక చైతన్యం వస్తుందని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ ఆచార్య ఆర్ రాజేశ్వరమ్మ అన్నారు 1926లో వచ్చిన అయ్యగారి నరసింహమూర్తి 'మతభేదం' కథానిక వందేళ్ళ క్రితమే కడపగడ్డపై అభ్యుదయ కథకు నాంది పలికిందని ఆమె అన్నారు . యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో ఆదివారం అభ్యుదయ సాహిత్యోపన్యాసాలు 7వ సదస్సు నిర్వహించబడింది దీనికి ప్రధాన వక్తగా విచ్చేసిన ఆమె 'కడపజిల్లా అభ్యుదయ కథానికా సాహిత్యం' అనే అంశంపై మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యం భావకవిత్వం తర్వాత వచ్చి సమాజంపై తీవ్రంగా ప్రభావం చూపిందని, శ్రీశ్రీ మొదలుకొని ఈనాటి యువరచయితల వరకు ఎంతోమంది అభ్యుదయ సాహిత్య అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. అభ్యుదయవాది నిబద్ధతతో, నిజాయితీగా ఉంటూ సమసమాజాన్ని కోరేవాడై ఉండాలని పేర్కొన్నారు. కడపజిల్లాలో ఇరవయ్యో శతాబ్దం రెండవ దశకంలో అభ్యుదయ కథానిక మొదలైందని, అయ్యగారి నరసింహమూర్తి, మహమ్మద్ మియ్యాసాహెబ్, వెల్లాల మైసూరయ్య, పాపమ్మ, కొమ్మద్ది అరుణ వంటి తొలితరం రచయితల కథల్లోని అభ్యుదయ దృక్పథాన్ని పేర్కొన్నారు. కేతు విశ్వనాథరెడ్డి 'గడ్డి', పి.రామకృష్ణారెడ్డి 'మనిషి'పశువు', సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి 'తడి', పాలగిరి విశ్వప్రసాద్ 'చుక్క పొడిచింది', చక్రవేణు 'కువైట్ సావిత్రమ్మ', మల్లెమాల వేణుగోపాల రెడ్డి 'సరోగసీ' వంటి కథలను ఉదాహరిస్తూ ఆ కథల్లోని అభ్యుదయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన యోగి వేమన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డా ఎన్.ఈశ్వరరెడ్డి మాట్లాడుతూ సమాజం మార్పును కోరడం అభ్యుదయమని, అభ్యుదయం అనేది తెలుగు సాహిత్యంలో కవిత్వం, విమర్శ, కథానిక వంటి ప్రక్రియల్లో చోటు సంపాదించు కుందని, కడప నుండి అభ్యుదయ కథానికా రచనలో భారతం నాదమునిరాజు, కేతు విశ్వనాథరెడ్డి, సొదుం జయరామ్, వైసివి రెడ్డి, పి.రామకృష్ణారెడ్డి, పాలగిరి విశ్వప్రసాద రెడ్డి, సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి వంటి వారెందరో తమదైన పాత్ర పోషించారని అన్నారు. విశిష్ట అతిథి, సాహితీ పరిశోధకులు డా తవ్వా వెంకటయ్య (ఖాజీపేట) మాట్లాడుతూ అభ్యుదయ కథకుల్లో కూడా కొంతమంది



వారి కథల్లో అభ్యుదయం కనిపించకుండానే ముగించిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. గౌరవ అతిథి, యువ కథారచయిత షేక్ షబ్బీర్ హుస్సేన్ మాట్లాడుతూ తాను రాసిన కొన్ని కథల్లో అభ్యుదయ భావజాలాన్ని కనబరచిన తీరును ప్రస్తావించారు. ఉపన్యాస వ్యవస్థాపకులు, ఆకాశవాణి పూర్వ సంచాలకులు డా.తక్కోలు మాచిరెడ్డి మాట్లాడుతూ అభ్యుదయ సాహిత్యానికి కడపజిల్లా ఎంతో కృషి చేసిందని, ఈనాటి యువరచయితలు ఆ దిశగా రచనలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం బాధ్యులు డా. మూల మల్లికార్జున రెడ్డి సభా నిర్వహణ చేశారు. కార్యక్రమంలో బ్రౌన్ గ్రంథాలయ సహాయ పరిశోధకులు డా భూతపురి గోపాలకృష్ణ రెడ్డి, డా చింతకుంట శివారెడ్డి, గ్రంథపాలకులు ఎన్.రమేశ్‌రావు, జి.హరిభూషణ రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్.వెంకట రమణ, మౌనిక, డా పాలెం వేణుగోపాల్, డా జి.వి.సాయిప్రసాద్, డా సులోచనాదేవి, పాలగిరి విశ్వప్రసాద రెడ్డి, డా చెన్నకేశవ రెడ్డి, సాయిబాబా, బాలనాయుడు, కొత్తపల్లి రామాంజనేయులు, ముడియం కిశోర్, స్వతంత్రబాబు, రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలపై ఒరవడిన నైతిక విలువలు, అభద్రతా భావం

**- నర్సాపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ రాజ్యలక్ష్మి**

నర్సాపురం, జూన్,27:నర్సాపురం లో ఆదివారం పట్టణ టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళలు సంఘటితగా ఏర్పడి వంగలపూడి అనిత మీద చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో నర్సాపురం పార్లమెంటరి జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహిళగా ఆవేదనతో విలేకరుల సమావేశంలో మాట్లాడడం చాలా బాధాకరమైన విషయంగా పరిగణించి స్పందించవల్సొచ్చింది అని రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం జరిగిన సంఘటన రాష్ట్ర తెలుగుదేశం మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత ను, అదేవిధంగా చింతకాయల అయ్యన్నపాత్రుడు పై దూషించిన వైఖరి ఏమిటో అందరూ చూసి ఉండే ఉంటారు. వంగలపూడి అనిత ను గాజువాక కు చెందిన చెందెలా వెంకట్రావు, రోజా రాణి కలిసి దూషించిన వైనం చూస్తే అసలు రాష్ట్రం లో మహిళలకు నైతిక విలువలు ఉన్నాయా అనే సందేహం కలుగుతోంది అని ప్రశ్నించారు? రోజు రోజుకి పెట్రేగిపోతున్న వైసిపి అనుచరగణం తీరు చూస్తుంటే చాలా అసహనాన్ని చూడవలసొస్తుంది అని రాజ్యలక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో తెలుగు భాష దిగజారుతున్న తీరు వైసిపి పార్టీ కార్యకర్తలు నిదర్శనం అని దుయ్యబట్టారు. అసలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మహిళలకు రక్షణ, భరోసా అనేది కరువైందని, పైగా ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం వల్ల అభద్రతా భావం కలుగుతుంది అని డాక్టర్ రాజ్యలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు,దళిత మహిళ అయినటువంటి వంగలపూడి అనిత ను అసభ్య పదజాలంతో దూషణపై డాక్టర్ రాజ్యలక్ష్మి తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా రాష్ట్ర తెలుగుదేశం మహిళ వైస్ ప్రెసిడెంట్ కర్నేని రోజారమణి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటువంటి దుశ్చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే అసభ్యకరంగా మాట్లాడిన రోజారాణిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి మహిళ ప్రెసిడెంట్ కొలచన పద్మ ,ఆర్గనైజింగ్ మెంబెర్ పెమ్మాడి శశి, పి మాలతి, ఎం మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబధనలను తుంగలో తొక్కుతున్న ప్రైవేట్,కార్పోరేట్ విద్యాసంస్థలు,యాజమాన్యలపై చర్యలు తీసుకోవాలి..- ఏఐఎస్ఎఫ్...




ఎమ్మిగనూరు:జూన్28.( విభారె) ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణం నందు తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజులు,అక్రమ అడ్మిషన్లు,డోనేషన్లు,పాఠశాల లోనే పుస్తకాలు అమ్మడం లాంటివి అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.అనంతరం తహసీల్దార్ జయన్న కి వినతప్రతం అందజేయడం జరిగింది.ఈ సంధ్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి విజేంద్ర ఏఐఎస్ఎఫ్ తాలూక అధ్యక్షుడు మునిస్వామి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ప్రభుత్వ అనుమతులకు విరుద్దంగా పాఠశాలలు ప్రారంభం కాకముందే విచ్చలవిడిగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నారు.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న విధంగా ఉన్నది లేనట్టు లేనిది ఉన్నట్లు రంగురంగుల కరపత్రాల తో,ఒలంపియాడ్,జేఈఈ,నీట్,సివిల్ ఫౌండేషన్, ఇలా ముద్దు పేర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూన్నారని పి.ఆర్.ఓ.సి.ఆర్.సి నెంబర్ 780 తేదీ 16-5-2013 సెక్షన్ 8(1) నిబంధనల ప్రకారం ఇతరత్రా ల మీద పై పేర్లు పెట్టకూడదు అని ప్రభుత్వం చెబుతున్నా నిబంధనలను తుంగలో తొక్కి వేలాది రూపాయలను దండుకుంటున్నారన్నారు. కానీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ముకాస్తున్నారు.ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి రాజకీయ నాయకులు ఓట్ల కోసం ఏ విధంగా ఇంటిఇంటికి తిరుగుతారోఆ విధంగా ఉపాధ్యాయలను ఇంటి ఇంటికి అడ్మిషన్ ల కోసం తిప్పుతూఉపాధ్యాయుల శ్రమనుకూడాదోపిడీచేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమన్యాలు నుంచి అధికారులకి ఏమైనా ముడుపులు అందుతున్నాయా..? లేక పోతే ప్రభుత్వ నిభందనలను ఎందుకు అమలు చేయలేక పోతున్నారని వారు ప్రశ్నిచారు.కావున విద్య శాఖ అధికారులువెంటనే స్పందించి లేనటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల గుర్తింపునురద్దు చేసి,గుర్తింపు లేని పాఠశాలల పైన కూడా చర్యలు తీసుకోవాలనివారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శిఖాదర్,సుధాకర్,సతీష్,రమేష్,వీరేష్,మహబూబ్ పాల్గొన్నారు.

# 72సంవత్సరాల తరువాత ఆళ్లగడ్డ గంగమ్మ తల్లి జాతర



ఆళ్లగడ్డ జూన్ 27( విభారె) :- ఆళ్లగడ్డ లో యదు వీరులు ఏర్పాటు చేసిన ఎడ్ల పందెం లు ఎడ్ల పందెం పోటీలనీ ప్రారంభించిన తెలుగు దేశం పార్టీ యువ నాయకులు భూమా విక్యత్ రెడ్డి గారు ఆవ నాగేష్ యాదవ్ గారు నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఆఫీసియల్ బజానీనివ పర్సన్ ఃజీనిణజీటీబీ తీజీఎబీ ఎజీటజీల గారు మాజీ జడ్పీటీసీ సభ్యులు చందబాషా కౌన్సిలర్ హుస్సేన్ బాషా లక్ష్మయ్య గౌడ్ కిట్టయ్య విష్ణు శేకర్ రఘు ఆళ్లగడ్డ గంగమ్మ గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ టెట్ మరియు డి ఎస్ సి ఆఫ్ లైన్లో పెట్టాలి ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ డిమాండ్





ఎమ్మిగనూరు( విభారె) -టెట్ ఆఫ్ లైన్లో పెట్టాలని ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శిలు అజిత్, రంగప్ప డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ డిమాండ్ చేశారు... ఎమ్మిగనూరు ఓఎం చెన్నకేశవ రెడ్డి ని కలిసి టెట్ ఆఫ్ లైన్లో పెట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.ఎమ్మెల్యే ఇది నా పరిధి కాదు సియం జగన్ గారిది అన్నాడు డిఎస్సీ అభ్యర్థులను తిరిగి పంపించడం జరిగింది, అనంతరం తహశీల్దార్ గారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, డిఎస్సీ అభ్యర్థులు టెట్ ఆన్లైన్లో కాకుండా ఆఫ్ లైన్లో పెట్టాలని అదేవిధంగా ఎక్కువ రోజులు పెడితే ఒక పేపర్ బాగా వచ్చి ఇంకొక పేపర్ సరిగా రాకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోవడానికి అవకాశం ఉంది.. ఆన్లైన్ విధానం వల్ల పేపర్ లో నాణ్యత,ప్రామాణికత లోపించడం మరియు చాలా మంది గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి అభ్యర్థులకు ఆన్లైన్ ఎగ్జామ్ ఇబ్బందిగా ఉంటుంది..కావున ఒకే రోజే ఆఫ్లైన్లో పెడితే బాగుంటుంది దీనివల్ల అందరికీ ఉపయోగం ఉంటుంది అన్నారు..తెలంగాణ ప్రభుత్వం మొన్న టెట్ ను లోనే పట్టడం జరిగింది..అదేవిధంగా టెట్ ఎగ్జామ్ ను విస్తృత సిలబస్ రీత్యా నెల పాటు వాయిదా వేయాలని ,మానిఫెస్టో లో చెప్పిన విధంగా మెగా డీఎస్సీ 25000 పోస్టు నోటిఫికేషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నామన్నారు.. భవిష్యత్తులో అభ్యర్థులను చైతన్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆజఈఏ నాయకులు మల్లి బఇట శాంతిరాజు,ఆబఇ అభ్యర్థులు విజయలక్ష్మి, సుమలత,నందిని,నరేష్,ముని, విజయ్, పవన్,తదితరులు పాల్గొన్నారు,

# సుశీల వర్ధంతి సందర్బంగా వృద్ధులు కు అన్నదానం



దర్శి ( విభారె) ప్రకాశం జిల్లా దర్శి లో శ్రీ షిర్డీ సాయిబాబా వృద్ధాశ్రమం లో ప్రతి రోజు వృద్ధులు కి అన్నదానం చేస్తారు. ఈ కార్యక్రమం లో భాగంగా సోమవారం దర్శి వాస్తవ్యులు పూసల సుశీల 6 వ వర్ధంతి సందర్భంగా సాయిబాబా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానము పండ్లు మిఠాయిలు మరియు వృద్ధులకు చీరలు పంచలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పూసల చిన్నయ్య,సొసైటీ చైర్మన్. పెద్ద కుమారుడు అనిల్ కుమార్, కోడలు ప్రియదర్శిని, మనవడు అనూషి, యజ్ఞ సాయి,పూసల సంజీవయ్య, తిరుపతమ్మ, పూసల పవన్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# వేట కోసం కాచుకున్న చిరుత




మలయాళ చిత్ర సీమలో ప్రస్తుతం జోరుగా వినిపిస్తున్న పేరు పృథ్వీరాజ్ సుకుమారన్. బ్యాక్ టు బ్యాక్ హీరోగా నూ డైరెక్టర్ గా నూ సినిమాలు చేస్తూ అదరగొడుతున్నాడు. తను చేసిన ప్రతీ సినిమా ఇప్పుడు మాలీవుడ్ లో సెన్సేషన్ ని క్రియేట్ చేస్తూ బ్లాక్ బస్టర్ హిట్ గా నిలుస్తోంది. ఇందులో కొన్ని తెలుగులో రీమేక్ అవుతున్నాయి కూడా. ఇప్పటికే పృథ్వీరాజ్ నటించిన 'అయ్యప్పనుమ్ కోషియుమ్' ని తెలుగులో పవర్ స్టార్ పవన్ కల్యాణ్ 'భీమ్లానాయక్' గా రీమేక్ చేసిన విషయం తెలిసిందే.ప్రస్తుతం పృథ్వీరాజ్ నటించి మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ తో రూపొందించిన 'లూసీఫర్' కూడా తెలుగులో రీమేక్ అవుతున్న విషయం తెలిసిందే. మోహన్ రాజా డైరెక్షన్ లో ఈ మూవీని మెగాస్టార్ చిరంజీవి హీరోగా రీమేక్ చేస్తున్నారు. ఆగస్టులో రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇక ఇటీవల పృథ్వీరాజ్ నటించిన 'జనగణమన' మంచి విజయాన్ని సాధించడమే కాకుండా విమర్శకుల ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుంది. ఇలా హీరోగా దర్శకుడిగా మాంచి జోరు మీదున్న పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన లేటెస్ట్ మూవీ 'కడువా'. యాక్షన్ చిత్రాల దర్శకుడు షాజీ కైలాష్ దర్శకత్వం వహించారు. పృథ్వీరాజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సుప్రియా మీనన్ లిస్టిన్ స్టీఫెన్ సంయుక్తంగా నిర్మించిన ఈ మూవీని మలయాళంతో పాటు తెలుగు తమిళ కన్నడ హిందీ భాషల్లో జూన్ 30న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. తెలుగులోనూ ఇదే టైటిల్ తో ఈ మూవీ విడుదల కానుంది. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించిన ఈ మూవీలో బాలీవుడ్ నటుడు వివేక్ ఓబెరాయ్ కీలక పాత్రలో నటించారు.మూవీ రిలీజ్ కు టైమ్ దగ్గరపడుతున్న నేపథ్యంలో శనివారం ప్రమోషన్స్ కోసం చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. ఈ సందర్భంగా ఈ మూవీ టీజర్ ని హీరో నేచురల్ స్టార్ నాని విడుదల చేశారు. 'ఎవడ్రా మీ ఊళ్లో కురియన్ అంటా .. వాడెవరడో కొత్తోడైవుంటాడు సర్.. ఊళ్లో వాడికి ఇంకో పేరుంది...కురువశ్చన్.. కడువా కురియన్ కురువశ్చన్'.. అంటూ సాగే సంభాషణలతో టీజర్ మొదలైంది.ఆయనొక చిరుత సార్..వేట కోసం కాచుకున్న చిరుత' అంటూ పృథ్వీరాజ్ క్యారెక్టర్ ని పరిచయం చేస్తున్న తీరు.. వైట్ అండ్ వైట్ లో చేతికి చిరుత సింబల్ గోల్డ్ రింగ్ ధరించి పృథ్వీరాజ్ పోలీసులని చిరుతలా మట్టి కరిపిస్తున్న తీరు మూవీపై అంచనాల్ని పెంచేస్తోంది.పృథ్వీరాజ్ సుకుమారన్ పై చిత్రీకరించిన యాక్షన్ సన్నివేశాలు.. టెర్రిఫిక్ విజువల్స్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా వివేక్ ఓబెరాయ్ కనిపిస్తున్న తీరు.. ఈ ఇద్దరి మధ్య సాగే పవర్ ఫుల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు షాజీ కైలాష్ ఈ మూవీని తీర్చి దిద్దిన విధానం మాస్ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకునేలా వుంది. చిరుతలా పృథ్వీరాజ్ పాత్రని చూపించిన స్టైల్ మాస్ కి పూనకాలు తెప్పించేలా వుంది. హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందిన ఈ మూవీని పాన్ ఇండియా వైడ్ గా మలయాళ తెలుగు తమిళ కన్నడ హిందీ భాషల్లో ఏక కాలంలో జూన్ 30న విడుదల చేస్తున్నారు.




# 'పుష్ప 2' షూట్ ఎక్కడెక్కడ ప్లాన్ చేస్తున్నారో తెలుసా?

రాజమౌళి అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన ఆర్.ఆర్.ఆర్ ప్రశాంత్ నీల్ రూపొందించిన పీరియడికల్ కల్ట్ ఫిక్షన్ 'కేజీఎఫ్ 2' సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదలై బాక్సాఫీస్ వద్ద భారీ విజయాల్ని సొంతం చేసుకున్నాయి. అంతే కాకుండా రికార్డు స్థాయిలో వసూళ్లని రాబట్టాయి. ఆర్.ఆర్.ఆర్భారీ మల్టీస్టారర్ గా తెరకెక్కి రూ. 1150 కోట్ల మేర ప్రపంచ వ్యాప్తంగా వసూళ్లని రాబట్టగా.. వన్ మ్యాన్ ఆర్మీగా వచ్చిన యష్ 'కేజీఎఫ్ 2' దాదాపు రూ. 1200 కోట్ల వసూళ్లని రాబట్టి విస్మయ పరిచింది.ఈ రెండు చిత్రాలు సాధించిన వసూళ్లతో ట్రేడ్ వర్గాల్లో మేకర్స్ లో కొత్త చర్చమొదలైంది. మేకింగ్ విషయంలోనూ బడ్జెట్ విషయంలోనూ మరిన్ని మార్పులొచ్చాయి. మారిని ప్రేక్షకుల అభిరుచికి అనుగుణంగా కథల్లో బడ్జెట్ లోనూ మార్పులు చేయాలని మేకర్స్ నిర్ణయించుకున్నారు. ఇదే తరహాలో 'పుష్ప 2' మేకింగ్ టేకింగ్ తో పాటు బడ్జెట్ విషయంలోనూ సుకుమార్ బన్నీ తమ ఆలోచనా విధాన్ని



మార్చుకున్నారు.గత ఏడాది డిసెంబర్ లో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ 'పుష్ప'. స్టార్ డైరెక్టర్ సుకుమార్ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. మైత్రీ మూవీమేకర్స్ ముత్యం శెట్టి మీడియా ఈ మూవీని సంయుక్తంగా నిర్మించాయి. భారీ అంచనాల మధ్య .. కొంత హడావిడిగా విడుదలైన ఈ మూవీ రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. అయితే ఉత్తరాదిలో మాత్రం ఈ మూవీకి పెద్దగా ప్రచారం నిర్వహించలేదు. అయినా సరే అక్కడ రూ. 100 కోట్లని రాబట్టి సంచలనం సృష్టించింది.వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో ఈ మూవీ 360 కోట్లకు మించి వసూళ్లని రాబట్టి దర్శకనిర్మాతల్లో కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టేలా చేసింది. బడ్జెట్ భారీ కాన్వాస్.. అంతకు మించిన పబ్లిసిటీ కంటెంట్ తో 'పుష్ప 2'ని తెరపైకి తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేశారు.పార్ట్ 1 ని మించి పార్ట్ 2 కు దాదాపు 400 కోట్ల మేర బడ్జెట్ ని కేటాయించారు. ఫస్ట్ పార్ట్ ని విదేశాల్లో చిత్రీకరించాలని ప్లాన్ చేసిన కోవిడ్ కారణంగా కుదరకపోవడంతో షూట్ మొత్తం ఇండియాలోనే పూర్తి చేశారు. అయితే పార్ట్ 2 ని మాత్రం విదేశాల్లో షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట.ఇండో నేషియా సింగపూర్ లలో కీలక ఘట్టాల షూటింగ్ ని చేయబోతున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. పార్ట్ 2 లో గంధపు చెక్కల స్మగ్లింగ్ కి ఏషియాలో మెయిన్ కింగ్ పిన్ గా బన్నీ కనిపించబోతున్నారని స్టోరీ స్పాన్ ని కూడా భారీ స్థాయిలో ఇంటర్నేషనల్ మూవీ రేంజ్ లో పెంచినట్టుగా చెబుతున్నారు. విజువల్స్ కూడా అబ్బుర పరిచే స్థాయిలో వుంటాయని ఫ్యాన్స్ తో పాటు సగటు ప్రేక్షకుడిని సైతం స్పెల్ బౌండ్ చేసేలా వుండనున్నాయని ఇన్ సైడ్ టాక్. వచ్చే నెల లేదా ఆగస్టు నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతోంది.

# పాకిస్థాన్ క్రికెట్‌ను 'అతను' భ్రష్టు పట్టిస్తాడు..!



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ రమీజ్ రాజాపై ఆ జట్టు మాజీ పేసర్ తన్వీర్ అహ్మద్ (పాక్ తరఫున 5 టెస్ట్‌లు, 2 వన్డేలు, ఓ టీ20 ఆడాడు) షాకింగ్ కామెంట్స్ చేశాడు. పీసీబీ అధ్యక్షుడిగా రమీజ్ బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తైనా చేసిందేమీ లేదని దుయ్యబట్టాడు. నాలుగు దేశాల టీ20 టోర్నీ (భారత్, పాక్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్), భారత్‌తో క్రికెట్ సంబంధాలు అంటూ హడావుడి చేస్తున్నాడే తప్ప ఈ ఏడాది కాలంలో అతను సాధించింది ఏమీ లేదని పెదవి విరిచాడు. రమీజ్ పీసీబీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి చేసిన ఓ మంచి పనైనా చూపించాలని సవాల్ విసిరాడు. పీసీబీ పరిస్థితి గత పాలకుల హయాంలో ఎలాగుందో ఇప్పుడు అలాగే ఉందని, రమీజ్ వచ్చి కొత్తగా పొడిచిందేమీ లేదని విరుచుకుపడ్డాడు. రమీజ్ వచ్చే ఏడాది పీసీబీ ప్రణాళికలను వివరిస్తూ ప్రెస్‌మీట్ పెట్టిన నేపథ్యంలో తన్వీర్ ఈ మేరకు స్పందించాడు. రమీజ్ మీడియాతో మాట్లాడుతూ.. పీసీబీకి తన హయాం స్వర్ణయుగంలాంటిదని, తాను బాధ్యతలు చేపట్టాక ఎన్నో కొత్త ఆవిష్కరణలు చేపట్టానని, పాక్ క్రికెట్‌ను తాను కొత్త పుంతలు తొక్కించానని గొప్పలు పోయాడు.జట్టు సెలక్షన్ విషయంలో పీసీబీ వ్యవహరిస్తున్న తీరును ఇటీవలే డానిష్ కనేరియా కూడా ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే, గతంతో పోలిస్తే పాక్ ఆటతీరు రమీజ్ హయాంలో కాస్త మెరుగు పడిందనే చెప్పాలి. గతేడాది కాలంలో పాక్ ఫార్మాట్లకతీతంగా ఓ మోస్తరు విజయాలు సాధిస్తుంది.

## టీ20 కెప్టెన్సీ నుంచి అతడికి విముక్తి కల్పించండి!

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ గురించి భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడికి టీ20 ఫార్మాట్ సారథ్య బాధ్యతల నుంచి విముక్తి కలిగించాలని భారత క్రికెట్ నియంత్రణ మండలికి సూచించాడు. అప్పుడు హిట్‌మ్యాన్‌పై భారం తగ్గి టెస్టు, వన్డేల్లో మరింత మెరుగ్గా కెప్టెన్సీ చేయగలడని అభిప్రాయపడ్డాడు.కాగా టీ20 ప్రపంచకప్-2021 తర్వాత విరాట్ కోహ్లి టీమిండియా కెప్టెన్సీకి గుడ్ బై చెప్పగా రోహిత్ శర్మ పగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో స్వదేశంలో వరుస టీ20 సిరీస్‌లు గెలిచాడు. వన్డే సిరీస్‌లలోనూ విజయం సాధించాడు.అయితే, దక్షిణాఫ్రికా గడ్డపై సిరీస్‌కు ముందు గాయం కారణంగా రోహిత్ జట్టుకూ దూరమైన సంగతి తెలిసిందే. దీంతో ఇంతవరకు టీమిండియా తరఫున పూర్తి స్థాయి కెప్టెన్‌గా బరిలోకి దిగలేదు. ప్రస్తుతం ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో రీషెడ్యూల్డ్ టెస్టుతో సారథిగా తన ప్రయాణం ప్రారంభిస్తాడనుకున్నా కరోనా బారిన పడటం గమనార్హం.ఇదిలా ఉంటే.. ఐపీఎల్-2022లో రోహిత్ శర్మ సారథ్యంలోని ముంబై ఇండియన్స్ ఘోర పరాభవం మూటగట్టుకున్న సంగతి తెలిసిందే. ఐదు సార్లు చాంపియన్ అయిన ఈ జట్టు తాజా సీజన్‌లో మాత్రం పాయింట్ల పట్టికలో అట్టడుగన నిలిచింది. ఈ పరిణామాల నేపథ్యంలో రోహిత్ టీ20 కెప్టెన్సీ గురించి సెహ్వాగ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190